TELANGANA CAPITAL సంపుటి 01 | సంచిక 34

# తెలంగాణ క్యాపిటల్

నిజం.. నిజాయితీ.. నిబద్ధత

TELANGANA CAPITAL NEWS

www.telanganacapitalnews.com

కాంప్లిమెంటరీ కాపీ | కరీంనగర్, పెద్దపల్లి, సిరిసిల్ల, జగిత్యాల | సోమవారం 13 మే 2024 | పేజీలు 3



# నేడే పోలింగ్

**కేంద్రాలకు తరలిన సిబ్బంది** | **ఉదయం 5 గంటలకే మాక్ పోలింగ్**

**ఈసారి పోలింగ్ సమయం గంట పెంపు** | **సాయంత్రం 6 వరకు సమయం**

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్:**

ఇన్ని రోజులు ఎంతో హెూరాహెూరీగా సాగిన ప్రచారానికి తెరపడగా.. నేడు ఓటుతో ఓటర్లు తమ తీర్పును ఇవ్వబోతున్నారు. జిల్లాలో పోలింగ్ కోసం అధికారులు అన్నిరకాల ఏర్పాట్లు పూర్తిచేశారు. ఆదివారమే పోలింగ్ సామగ్రితో తమకు కేటాయించిన సెంటర్లకు చేరుకున్నారు. కాగా.. ఉదయం 5 గంటలకే మాక్ పోలింగ్ నిర్వహిస్తుండడంతో అన్నింటినీ సిద్ధం చేసుకున్నారు. కాగా.. ఈసారి ఎండల నేపథ్యంలో పార్టీల రిక్వెస్ట్ మేరకు ఎన్నికల సంఘం ఓ గంట పాటు సమయాన్ని పెంచింది. ఏ ఎన్నికలైనా ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకే జరిగేవి. కానీ.. ఈసారి మాత్రం సాయంత్రం 6 గంటల వరకు గడువు ఇచ్చారు. గడువు ముగిసే సమయంలోపు క్యూలో ఎంత మంది ఉంటే వారందరినీ ఓటు వేసేందుకు అనుమతించనున్నారు. అయితే.. సమస్యాత్మక కేంద్రాల్లో మాత్రం సాయంత్రం 4 గంటలకే పోలింగ్ ముగియనుంది. కాగా.. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో 17,97,150 మంది ఓటర్లు ఉన్నారు. అధికారులు 2,194 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశారు. కాగా.. కరీంనగర్ బరిలో 28 మంది అభ్యర్థులు పోటీలో ఉండగా.. ప్రధాన పోటీ ప్రధాన పార్టీల అభ్యర్థుల మధ్యే కొనసాగింది. దాంతో ఎవరు గెలుస్తారా అనే ఉత్కంఠ సైతం నెలకొంది. మరోవైపు ఫలితాల కోసం జూన్ 4వ తేదీ వరకు వేచిచూడాల్సిందే.



## లోక్‌సభ ఎన్నికలకు పటిష్ట బందోబస్తు

**సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**



జిల్లాలో పటిష్టమైన ప్రణాళికతో ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేందుకు పోలీస్ శాఖ పరంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. జిల్లాలో ఎన్నికల విధులు నిర్వహించేందుకి వచ్చిన పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఈ రోజు సిరిసిల్ల , వేములవాడ పట్టణాల్లో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి, బందోబస్తు విధులపై అవగాహన కల్పించడం జరిగిందని, ముఖ్యం ఎన్నికల వేళ రూట్ బందోబస్తు,పోలింగ్ స్టేషన్ బందోబస్తు, పెట్రోలింగ్ పార్టీ పోలీసులు నిర్వహించాల్సిన విధులను తెలియజేయడం జరిగిందన్నారు.పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వహించే సిబ్బంది ఏదైనా అవాంఛనీయ ఘటనలు ఎదురైతే వెంటనే ఉన్నత అధికారులకు తెలియజేయాలన్నారు.

# లోక్‌సభ ఎన్నికలకు పటిష్ట బందోబస్తు

**సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, సిరిసిల్ల:** జిల్లాలో పటిష్టమైన ప్రణాళికతో ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేందుకు పోలీస్ శాఖ పరంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. జిల్లాలో ఎన్నికల విధులు నిర్వహించేందుకి వచ్చిన పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఈ రోజు సిరిసిల్ల , వేములవాడ పట్టణాల్లో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి, బందోబస్తు విధులపై అవగాహన కల్పించడం జరిగిందని, ముఖ్యం ఎన్నికల వేళ రూట్ బందోబస్తు,పోలింగ్ స్టేషన్ బందోబస్తు, పెట్రోలింగ్ పార్టీ పోలీసులు నిర్వహించాల్సిన విధులను తెలియజేయడం జరిగిందన్నారు.పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వహించే సిబ్బంది ఏదైనా అవాంఛనీయ ఘటనలు ఎదురైతే వెంటనే ఉన్నత అధికారులకు తెలియజేయాలన్నారు. శాంతియుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి జిల్లాలో 1500 మంది జిల్లా, కేంద్ర పోలీస్ బలగాలతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. ప్రతి మండలానికి ఇన్స్పెక్టర్ స్థాయి అధికరితో ప్రత్యేక పెట్రోలింగ్ పార్టీలు, రూట్ మొబైల్స్ 57, క్విక్ రియాక్షన్ టీమ్స్ 13, స్ట్రయికింగ్ ఫోర్స్ 6, స్పెషల్ స్ట్రయికింగ్ టీమ్స్2, కేంద్ర,ఇతర బలగాలు, ట్రైనీ కానిస్టేబుల్స్ కూడా ఉపయోగిస్తున్నామని తెలిపారు. మొత్తం పోలింగ్ ప్రాంతాలు 318, పోలింగ్ కేంద్రాలు 560, క్రిటికల్ ప్రాంతాలు 48, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు 58 ఉన్నాయని తెలిపారు. ఇప్పటివరకు స్వాధీనపరచుకున్న నగదు 82,11,362 రూపాయలు, లిక్కర్ లీటర్లలో 1664.93 సుమారుగా అంచనా విలువ 10,20,222, గంజాయి 16 కేసులు నమోదు చేసి, 9 కిలోల 209 గ్రాముల గంజాయి, 446 కేసులలో 1078 మందిని బైండోవర్ చేయడం జరిగింది. 82 ఎన్బీడబ్ల్యూ ఎగ్జిక్యూట్ చేయడం జరిగింది. ఎన్నికల నియమావళి ఉల్లంఘనాలపై 16 నమోదు కావడం జరిగింది. జిల్లాలో ఉన్న మొత్తం 23 ఆయుధములు డిపాజిట్ కాబడినవి. ఇతర ప్రాంతాల నుంచి ప్రచారానికి వచ్చిన వారు స్థానికంగా ఎవరు ఉందరాదని, లాడ్జీలు, గెస్ట్‌హౌస్‌లు, హోటళ్ళలో బస చేస్తున్న ఇతర ప్రాంతాల వారు, రాజకీయ పార్టీల వారు ఉండకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. జిల్లా ప్రజలు పోలీసులకు సహకరిస్తూ ఎన్నికల కమిషన్ ఆదేశించిన ఎన్నికలు నియమావళి పాటిస్తూ స్వేచ్ఛాయుత వాతావరణం లో ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్పి గారు కోరారు. ఓటర్లను ప్రలోభ పెట్టడానికి డబ్బులు, మద్యం, ఇతర విలువైన వస్తువులు తీసుకొని వెళ్తున్నట్లు సమాచారం ఉంటే డయల్ 100 కి లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ వారికి సమాచారం అందించాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరైనా పాల్పడిన, ఎన్నికల నియమావళి ప్రకారం చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# పట్టు కోసం పాకులాడుతున్న బీఆర్ఎస్, కాంగ్రెస్

**చాపకిందురు నీరులా బిజెపి**

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి:** ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలలో తమదే మెజారిటీ ఉండాలని కాంగ్రెస్ , బీఆర్ఎస్ పార్టీలు పట్టు సాధించుకోవాలని తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాయి. కానీ చాప కింద నీరు లాగా సైలెంట్ గా బిజెపి ఆ పార్టీల ఓట్లను గొల్ల గొట్టాలని తీవ్ర ప్రయత్నం చేస్తుంది. ఉమ్మడి మండలంలో అనగా బెజ్జంకి గన్నేరువరం మండలాలో గత అసెంబ్లీ ఎన్నికలలో ఆరు వేలకు పైగా కాంగ్రెస్ పార్టీ బీఆర్ఎస్ కన్నా అధికంగా ఓట్లను సాధించింది. దానితో పోలిస్తే ఈ పార్లమెంట్ ఎన్నికలలో ఆ మెజారిటీ కాస్త రెట్టింపు కావాలి... ఎందుకంటే ఉమ్మడి మండలంలోని పలువురు పేరున్న నేతలు, ప్రజాప్ర తినిధులు గత నెల రోజుల నుండి బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరినారు. వారి అంగ, అర్థబలంతో కచ్చితంగా రెట్టింపు ఓట్ల మెజారిటీ అంటే సుమారుగా పదిహేను వేల ఓట్ల వరకు మెజారిటీ రావాల్సిందేనని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు .కానీ అలా ఏం లేదు గతంలో వచ్చిన మెజారిటీని కూడా కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికలలో సాధించుకోలేదని మెజార్టీ ఓట్లను తామే ఉమ్మడి బెజ్జంకి మండలంలో సాధించుకోగలమని ధీమాను బీఅర్ఎస్ నేతలు బహిరంగంగానే స్పష్టం చేస్తున్నారు. అంత ధీమా ఎలా ఎదుర కుదిరిందని ఓ సీనియర్ బీఆర్ఎస్ నేతను తెలంగాణ క్యాపిటల్ న్యూస్ కదిలించి, మాటల్లోకి దించగా బీఆర్ఎస్ పార్టీలో నుండి వెళ్లిన వారంతా గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు తమ పార్టీలోనే ఉంటూ , పార్టీకి ద్రోహం చేసి కాంగ్రెస్ తో అంట కాగి, అమ్ముడుపోయి , కాంగ్రెస్ వైపే వారు ఉన్నారని, ఇప్పుడు బీఆర్ఎస్ లో నిక్కార్సైన నాయకులు కార్యకర్తలు ఉన్నారని స్పష్టం చేశారు. అలాగే తమ ఓట్లు ఎట్టి పరిస్థితుల్లో బిజెపి వైపు మారవని కాంగ్రెస్ లోని వారే, ముఖ్యంగా యువత ఓట్లు బిజెపికి భారీగానే వెళ్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. అందుకే తమ బీఆర్ఎస్ పార్టీ ఉమ్మడి బెజ్జంకి మండలంలో కాంగ్రెస్ కన్నా మెరుగైన ఓట్లు సాధించి, తామే మెజారిటీ ని సాధించగలమని బిజెపి, కాంగ్రెస్ ల కన్నా నాలుగు వేల ఓట్లకు పైగా బీఅర్ఎస్ కే మెజారిటీ వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా కాంగ్రెస్ నేతలు మాత్రం దీన్ని కొట్టే పారవేస్తూ తాము ఉమ్మడి బెజ్జంకి మండలంలో పదివేలకు పైగా మెజారిటీ ఓట్లను సాధిస్తామని ధీమాతో ఉన్నారు . దీనికి కారణంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపట్టిన ఉచిత బస్సు సౌకర్యం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ను చెబుతున్నారు . అలాగే తమ ప్రభుత్వం ఇప్పటికే యువతకు 37 వేల ఉద్యోగాలను కల్పించిందని రాబోయే రోజుల్లో ఇంకా ఒక లక్షా డెబ్బై వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు రానున్నాయని ధీమాతో ఉన్నారు . తమ ఓట్లు ఎట్టి పరిస్థితుల్లో బిజెపికి పోవని, బీఆర్ఎస్ వారివే బిజెపి వైపు వెళ్తాయని చెప్తున్నారు. ఇంకొందరు మాత్రం ఇంకా కాస్త ముందుకు వెళ్లి బీఆర్ఎస్ , బిజెపి నేతలు ఒకటేనని వారికి లోపాయికారి ఒప్పందం కుదిరిందని, బీఆర్ఎస్ ఓట్లు బీజేపీ కి వెళ్తాయని అంచనాకు వచ్చారు. అలా ఏం లేదు బీఆర్ఎస్ ను పూర్తిగా కనుమరుగు చేసేందుకే కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఎవరికీ పరిచయం లేని వ్యక్తిని పెట్టారని అగ్ర నేతలు ఆరోపిస్తున్నారు. ఇదిలా ఉండగా ఉమ్మడి మండలంలో బిజెపి పార్టీకి నాయకులు కార్యకర్తలు ఎక్కువగా లేకున్నా ఓటర్లు మాత్రం ఉన్నారని బీఆర్ఎస్ కాంగ్రెస్ ల కన్నా అధికంగా ఓట్లను సాధించే అవకాశాలు మెండుగా బిజెపికే ఉన్నాయని, ఎక్కువగా కాంగ్రెస్ పార్టీ ఓట్లు పోయే అవకాశం ఉందని రాజకీయ పండితులు జోష్యం చెప్తున్నారు . ఏది ఏమైనా ఉమ్మడి బెజ్జంకి మండలంలో బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీల మధ్య పోటీ రసవత్తరంగా మారింది . కానీ కాంగ్రెస్ పార్టీలో మాత్రం పలు గ్రూప్ రాజకీయాలు నడుస్తున్నాయని వాటిని పక్కన పెడితే పట్టు నిలుపుకోవ వచ్చునని, లేకుంటే కాంగ్రెస్ పార్టీకి తీవ్ర నష్టం జరగనుందని మేధావి వర్గం అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో బెజ్జంకి మండలంలో బీఆర్ఎస్ పార్టీ తరఫున బెజ్జంకి మండల వాసి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు భారీ బహిరంగ సభను నిర్వహించి, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని, కాంగ్రెస్ బిజెపి గెలిస్తే అభివృద్ధి శూన్యమని చెప్పించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ బెజ్జంకి మండలంలో ఆ పార్టీ కరీంనగర్ పార్లమెంటరీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావుతో భారీ బహిరంగ సభనే నిర్వహించినారు. కానీ బిజెపి పార్టీ తరఫున ఎలాంటి బహిరంగ సభ జరగలేదు. కానీ గన్నేరువరం మండలంలో గత మూడు రోజుల క్రితం మానకొండూర్ నియోజకవర్గస్థాయి బహిరంగ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి బిజెపి నేతలు ఊహించిన దానికన్నా పెక్కుమంది హాజరైనట్లు పరిశీలకుల అంచనా. ఇప్పటికీ బీజేపీకి నాయకులు కార్యకర్తలు లేకున్నా ఓటర్లు మాత్రం ఉన్నారనేది మాత్రం సుస్పష్టంగా తెలియవస్తోంది . ఇక ఈరోజు ఓటర్లను మభ్యపెట్టే కార్యక్రమాలు ఏవైనా జరగవచ్చునని , మద్యం పంపిణీ, డబ్బుల పంపిణీ జరుగుతుంది కావచ్చని ఓటర్లు ఎదురుచూస్తున్నారు. మరి వాటి ప్రభావం ఏ మేరకు ఉంటుందో వేచి చూడాల్సిందే మరి.

# పోలింగ్ ఏర్పాట్లు పూర్తి



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి:** కరీంనగర్ పార్లమెంటరీ నియోజకవర్గ ఎన్నికలకు కొరకు మానకొండూర్ నియోజకవర్గం బెజ్జంకి మండలంలోని అన్ని గ్రామాలలో పోలింగ్ సజావుగా జరిగేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు బెజ్జంకి మండల ఎన్నికల అధికారి, తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి విలేకరులకు తెలిపారు. మండలంలోని వడ్లూరులో రెండు, బేగంపేట్ లో మూడు ,తలారి వానిపల్లిలో ఒకటి , కల్లేపల్లిలో 3, గూడెంలో ఒకటి, బెజ్జంకిలో 6, చిలాపూర్ పల్లి లో ఒకటి, లక్ష్మీపూర్ లో రెండు, చీలాపూర్ లో రెండు, రేవులపల్లి లో 3 , పోతారంలో ఒకటి, ముత్తన్నపేటలో ఒకటి , బెజ్జంకి ఎక్స్ రోడ్లో 1 , నర్సింహులపల్లి లో ఒకటి, దాచారంలో రెండు , తోటపల్లిలో 3, వీరాపూర్ లో ఒకటి, దేవకపల్లిలో ఒకటి, గాగిల్లాపూర్ లో రెండు, గుగ్గిళ్ళలో రెండు, తిమ్మాయిపల్లి లో ఒకటి , గుండారంలో రెండు చొప్పున పోలింగ్ బూత్ లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోలింగ్ బూత్ కు ఒక ప్రిసైడింగ్ ఆఫీసర్ , ఒక అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్ , ఇద్దరు లేదా ముగ్గురు పోలింగ్ అధికారుల చొప్పున కేటాయించడం జరిగిందని తెలిపారు. బెజ్జంకి మండలంలో పురుష ఓటర్లు 14,6993 ఓటర్లు 13,886 మొత్తం 28,585 మంది ఓటర్లు ఉన్నారని ఆయన స్పష్టం చేశారు. మండలంలోని గుండారం గ్రామం లో గల రెండు పోలింగ్ బూత్ లను సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించామన్నారు. అలాగే కొన్ని పోలింగ్ కేంద్రాలలో సీసీటీవీ నిఘా ఉంటుందని, ఓటర్లు స్వేచ్ఛయుత వాతావరణం లో, ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా ఒకటి హక్కును వినియోగించుకోవాలని ఆయన కోరినారు. పోలింగ్ కేంద్రాల వద్ద వైద్య ,మంచినీటి వసతితోపాటు, ఓటర్లకు సహాయక కేంద్రాలను సైతం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.




# క్రీడలతో శారీరక, మానసిక ఉల్లాసం

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, ఇల్లంతకుంట:** క్రీడలద్వార శారీరక,మానసిక ఉల్లాసం కలుగుతుందని యువకులు క్రీడల్లో రాణిస్తే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని నోవా హాస్పిటల్ ప్రముఖ వైద్యులు రఘురామ అన్నారు.ఆదివారం గాలిపల్లి గ్రామంలో గాలిపల్లి క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ బహుమతి ప్రదానం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ రఘురామ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ యువకులు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉండాలంటే క్రీడలపైన దృష్టి సారించాలని సూచించారు.క్రికెట్ పోటీల్లో మొదటి బహుమతి సాధించిన ముత్యం పేట్ క్రీడాకారులకు నోవా హాస్పిటల్ యాజమాన్యం సౌజన్యంతో 40000 వేల రూపాయల నగదుతో పాటు ట్రోఫీ అందజేశారు.ద్వితీయ బహుమతి సాధించిన సంకేపల్లి క్రికెట్ జట్టుకు 20000 వేల రూపాయల నగదును గాలిపల్లి క్రికెట్ అసోసియేషన్ వారు అందించగా రన్నర్ ట్రోఫీని కీర్తి శేషులు ఎలుక సమత స్మారకార్థం వారి భర్త రామస్వామి అందజేశారు.ఈ కార్యక్రమంలో బద్దం శేఖర్ రెడ్డి,గాలిపల్లి క్రికెట్ అసోసియేషన్ సభ్యులు, క్రీడాకారులు పాల్గొన్నారు

TELANGANA CAPITAL
తెలంగాణ క్యాపిటల్
నిజం.. నిజాయితీ.. నిబద్ధత
www.telanganacapitalnews.com

# వెలవెలబోతున్న ఎడ్ల బండి చౌరస్తా

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి:** ప్రతినిత్యం సందడిగా ఉండే ఎడ్ల బండి ప్రాంతం వెలవివెల పోయింది. కర్ఫ్యూ కరోనా సమయంలో ఎలా ఉండేదో ఆ రోజు ఆ రోజులను గుర్తుకు తెస్తోంది. ఇదేంటి అనుకుంటున్నారా పాఠకులు. వివరాలు ఇలా ఉన్నాయి. ఈనెల 13న పార్లమెంట్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో రాత్రి పదిన్నర గంటల వరకు బెజ్జంకి మండల కేంద్రంలో ఉన్న రెండు వైన్ షాపులకు ఎక్సైజ్ అధికారులు సీల్ వేసి మూసివేసినారు . ప్రతీ రోజు రాత్రి పదిన్నర గంటలకు ఈ ప్రాంతమంతా సందడిగా ఉండేది .కానీ 9 గంటల ప్రాంతంలో ఈ ప్రాంతం మొత్తం నిర్మానుష్యంగా మారింది . పాపం ఏమైందో ఏమోనని ఎడ్ల బండి కున్న జోడెద్దులు, రైతు కుటుంబం తెగ ఆలోచిస్తున్నట్లు పలువురు హాస్యంగా చర్చించుకోవడం విశేషం గా చెప్పుకోవచ్చు. ఇంకొందరు ముందుకు వెళ్లి 13వ తేదీ సాయంత్రం 6 గంటలకు వైన్ షాపులు తీరుస్తారని, ఎప్పటిలా ఎడ్ల బండి చౌరస్తా ప్రజలతో కిటకిటలాడుతుందని, ఆరోజు తప్పక వస్తుందని అప్పటి వరకు ఓపిక పట్టాలని, ఆ మూగజీవాలకు ఆ రైతు కుటుంబానికి చెప్తున్నట్లుగా విశ్వసనీయ వర్గాల సమాచారం.





## హనుమాన్ భక్తులతో గణపతి హెూమం

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి:** ంంంసిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని గాగిలాపూర్ గ్రామంలో ఆదివారం ఉదయం స్థానిక హనుమాన్ ఆలయంలో హనుమాన్ దీక్షపరులు గణపతి హెూమాన్ని భక్తిశ్రద్ధలతో చేయడం జరిగింది అంతకుముందు గణపతి పూజ నవగ్రహ పూజ పంచామృతాభిషేకం పలాభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గణపతి హెూమాన్ని హనుమాన్ భక్తులు పెగ్గుమంది హాజరై చేసినారు ఈ కార్యక్రమంలో గాగిల్లాపూర్ ఎంపీటీసీ కొమ్మిరి మల్లేశం గౌడ్ తాజా మాజీ సర్పంచ్ అన్నాడి సత్యనారాయణ రెడ్డి ఆలయ పూజారి కాసం వెంకటేశం హనుమాన్ భక్తులు అన్నాడి శ్రీనివాస్ రెడ్డి తిరుపతిరెడ్డి శ్రీధర్ రెడ్డి శ్రీకాంత్ అమరకొండ బీరయ్య కొమ్మిరె వంశీ సొల్లు బాలయ్య పలువురు హనుమాన్ భక్త బృంద సభ్యులు పలువురు మహిళలు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## పోలింగ్ సామగ్రి పంపిణీ పరిశీలించిన కలెక్టర్

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్ సిరిసిల్ల:** పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సందర్భంగా సిరిసిల్ల పట్టణం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గ పోలింగ్ సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి,ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ పి.గౌతమి తో కలిసి సందర్శించరు.పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సందర్భంగా సిరిసిల్ల పట్టణం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గ పోలింగ్ సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి,ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ పి.గౌతమి తో కలిసి సందర్శించరు.

## శాంతియుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలి

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, గన్నేరువరం:** చిగురుమామిడి మండల శాంతియుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలని చిగురు మామిడి మండలం ఎన్నికల బందోబస్తు ఇంచార్జ్ బిల్ల కోటేశ్వరరావు తెలిపారు. మండలంలోని 17 గ్రామాలలో 40 పోలింగ్ బూతులను స్థానిక ఎస్సై బండి రాజేష్ తో కలిసి పరిశీలించారు. పోలీస్ సిబ్బందికి రేపు జరిగే పోలింగ్ కై పలు సూచనలు చేశారు. అనంతరం సీఐ మాట్లాడుతూ మండలంలో 70 మంది పోలీస్ సిబ్బందితో ప్రతిష్ట బందోబస్తు పోలింగ్ బూత్లలో ఏర్పాటు చేయడం జరిగిందని ఎన్నికల కోసం ప్రతి ఒక్కరు సహకరించాలని, ఓటు హక్కు కలిగిన ప్రతి వారు తమ విలువైన ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఎన్నికల నియమావళి దృష్ట్యా 144



సెక్షన్ అమలులో ఉన్నందున పోలింగ్ స్టేషన్ వద్ద గుమ్మి కూడి ఉండరాదని అన్నారు. గ్రామాల్లో గుంపులు గుంపులుగా తిరగరాదని, నిబంధనలు ఎవరు అతిక్రమించినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ అన్నారు. ఎన్నికల సందర్భంగా గ్రామాల్లో మద్యం,డబ్బులు పంపిణీ చేపడితే, పట్టుబడిన వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు.

## బాధిత కుటుంబానికి బియ్యం

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, గన్నేరువరం:** ప్రాథమిక వ్యవసాయ సహకార డైరెక్టర్ బోయిని అంజయ్య మాతృ దినోత్సవం సందర్భంగా తన తల్లి బోయిని రామవ్వ జ్ఞాపకార్థం కవ్వంపల్లి బుడిగె నర్సయ్య కూతురు సౌజన్య సం (28) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులకు లయన్స్ క్లబ్ గన్నేరువరం ఆధ్వర్యంలో బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లియో డిస్టిక్ చైర్ పర్సన్ బూర శ్రీనివాస్, కార్యదర్శి బూర రామకృష్ణ, తెల్ల భాస్కర్,వెదిర విజయేందర్,ఒల్లల




తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## అమ్ము స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సన్మానం

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, గన్నేరువరం:** కరీంనగర్ పట్టణంలోని అమ్ము స్వచ్ఛంద సంస్థ అధ్వర్యంలో అధ్యక్షురాలు డాక్టర్ పి.సుజాత రెడ్డి ఆధ్వర్యంలో మాతృ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరీంనగర్ పట్టణంలోని బాల సదన్ నిర్వాహకులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సుజాత రెడ్డి మాట్లాడు తూ చిన్న వయస్సులో తెలిసి తెలియని పరిస్థితులలో పొరపాట్లు చేసిన పిల్లలను ఆదరించి అక్కున చేర్చుకొని వారికి కన్న తల్లుల వలె మంచి బుద్ధులను నేర్పిస్తున్న బాల సదన్ నిర్వాహకులను సన్మానించుకోవడం సంతోషంగా ఉంది అన్నారు. ఈ సందర్భంగా బాలసద నిర్వాహకులను చైర్ కమిటీ చైర్ పర్సన్ ధనలక్ష్మి , కమిటీ సభ్యులు రాధా , సైకాలజిస్ట్ డాక్టర్ నగేష్ పాల్గొన్నారు.






## క్రీడాకారులకు బహుమతులు అందజేత

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, గన్నేరువరం:** గన్నేరువరం మండల పరిధిలోని మాదాపూర్ గ్రామంలో అంబేద్కర్ సంగం ఆధ్వర్యంలో క్రికెట్ క్రీడాకారులకు పోటీల నిర్వహించారు.ఆదివారం బహుమతుల ప్రధానోత్సవం అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు కుమ్మరి పాల్ ఆధ్వర్యంలో విజేతలకు బహుమతుల అందజేశారు. మాడుగుల కరుణాకర్ రెడ్డి టీంకు మొదటి బహుమతిగా మూడు వేలు, రన్నర్ కుమ్మరి రమేష్ టీంకు వేయి రూపాయలు అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కుమ్మరి పాల్ క్రీడాకారుల కోసం చేస్తున్న కృషి ని కొనియాడారు. క్రీడాకారులకు గెలుపు ఓటములు సహజమని, సమానం గా స్వీకరించాలన్నారు.ఓటమి కూడా గెలుపుకు బాటలు వెస్తుందన్నరు.ఈ కార్యక్రమంలో నాయకులు కొమ్మెర రవీందర్ రెడ్డి, కుమ్మరి సంపత్ ,మాదరి శ్రీనివాస్ , మార్గం మల్లేశం, సంపతి ఉదయ్ కుమార్, గంగాధర తిరుపతి ,సుంకరి రమేష్, తోట రామచంద్రరావు, కుమ్మరి అశోక్, సంపతి రాములు సంపతి లక్ష్మణ్ పాల్గొన్నారు.